క్లుప్తంగా

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



చెట్ల మధ్య ప్రమాదకరంగా సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్

హవేళీఘణాపూర్(మెదక్): మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో ఉన్న సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెట్లతో నిండిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం ప్రజలు ఈ రోడ్డు ద్వారా వెళ్తుంటారు. వైర్లు చెట్లకు తగిలితే విద్యుత్ సరఫరా అయి ఎవరైనా చెట్లను పట్టుకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సామూహిక కుంకుమార్చన



టేక్మాల్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

టేక్మాల్(మెదక్): ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన టేక్మాల్ మహంకాళీ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పాల్గొని సామూహిక కుంకుమార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం వేళలో అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి నైవేద్యంగా సమర్పించారు. శివసత్తుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

చాముండేశ్వరికి ప్రత్యేక పూజలు



కొలువైన చాముండేశ్వరి

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం చిలప్‌చెడ్ మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరి అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు, ఒడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

రైతులు విద్యుత్ పనులు చేయవద్దు

విద్యుత్‌శాఖ ఏఈ సాయికుమార్

కౌడిపల్లి(నర్సాపూర్): ట్రాన్స్‌ఫార్మర్లవద్ద విద్యుత్ సమస్యలుంటే రైతులు సొంత మరమ్మతులు చేయవద్దని స్థానిక విద్యుత్‌శాఖ ఏఈ సాయికుమార్ అప్రమత్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుతం వరినాట్ల సీజన్ ఉండటంతో విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, విద్యుత్ స్తంభాలు, లైన్లవద్ద ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తితే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి స్థానిక లైన్‌మెన్, ఏఈలతో మరమ్మతులు చేయించుకోవాలని సూచించారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేశాం

బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశామని పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన స్థానిక మహంకాళీ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ, బోనాల పండుగలకు మాజీ సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యతనిచ్చారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం తదితరులు పాల్గొన్నారు.

బైపీసీ ఇంగ్లిష్ మీడియంలో ఎనిమిది ఖాళీలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ శివారులో గల కేజీబీవీలో బైపీసీ ఇంగ్లిష్ మీడియంలో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి ఉన్న విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవాలని ప్రత్యేకాధికారి అంజలి తెలిపారు. విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో కేజీబీవీలో సంప్రదించాలని సూచించారు. చిట్కుల్ కేజీబీవీకి బైపీసీ మొదటి సంవత్సరం మంజూరైందన్నారు. కాగా తెలుగు మీడియంలో సీట్లు పూర్తయ్యాయని, ఇంగ్లిష్ మీడియంలో 8 సీట్లు మిగిలాయని తెలిపారు.

వైభవంగా బోనాల పండగ

ఆషాఢ మాసం ఆఖరి ఆదివారం జిల్లావ్యాప్తంగా బోనాల పండగను వైభవంగా జరుపుకొన్నారు. అమ్మవార్ల ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళలు అమ్మవార్లకు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. స్వగ్రామం గోమారంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.



పాపన్నపేట: బోనాలతో మున్నూరు కాపు సంఘం మహిళలు



నర్సాపూర్‌లో బండ్ల ఊరేగింపు



పెద్దశంకరంపేట: బోనాలతో మహిళలు



శివ్వంపేట: పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



చిన్నశంకరంపేట: గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు



చేగుంటలో బోనాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు



కౌడిపల్లి: మహమ్మద్‌నగర్‌లో బోనాల ఊరేగింపు

నూతన రేషన్ కార్డుల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో తహసీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆదివారం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ కరీం మాట్లాడుతూ... ప్రభుత్వం పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. పదేళ్లుగా పేదలకు రేషన్ కార్డులు అందించకపోవడంతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భరత్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనర్సింహులు, బాలాజీ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న తహసీల్దార్

దశలవారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

ఎమ్మెల్యే సంజీవరెడ్డి



భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: పేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసం అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. ఖేడ్ మండలం పీర్లతండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, నిజాంపేట్‌లో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ఆదివారం ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయి. వాటి నిర్మాణాలు పూర్తయిన వెంటనే మరో వెయ్యి ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, డబ్బులు లేని పేద మహిళలకు మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణం అందిస్తున్నట్లు చెప్పారు. నిజాంపేట ఎంపీడీఓ సంగ్రాం, మాజీ ఎంపీపీలు జీవులానాయక్, రమేశ్ చౌహాన్, మాజీ ఎంపీటీసీలు పండరిరెడ్డి, రాంరెడ్డి, రాధాక్రిష్ణ, పరుశురాం, రాజేష్ నాయక్, హౌసింగ్ ఏఈలు సత్యానారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మునిపల్లి(అందోల్): ఆయా గ్రామాల రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఎంపీపీ రాంరెడ్డి, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని మక్తక్యాసారం గ్రామంలో వారు మాట్లాడారు. తాటిపల్లి, పెద్దలోడి మీదుగా మక్తక్యాసారం గ్రామం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకు నిధుల మంజూరుకు సంబంధించి ప్రొసీడింగ్ కాపీలను మక్తక్యాసారం గ్రామస్తులకు చూయించారు. డబుల్ రోడ్డు ఏర్పాటయితే సుమారు 12 గ్రామాలకు సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. రూ.42 కోట్లతో తాటిపల్లి నుంచి మక్తక్యాసారం, రాయికోడ్ మండలం సింగితం నుంచి కోడూర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీషకుమార్, మక్తక్యాసారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీలను చూయిస్తున్న నాయకులు



ఊడిపడిన సైడ్ గ్రిల్స్‌ను చూపిస్తున్న నర్సింహులు



రోడ్డు మధ్యలో పడిన గుంతలు

ఫ్లైఓవర్ బ్రిడ్జి పరిశీలన

జహీరాబాద్ టౌన్: శిథిలావస్థకు చేరిన రాంనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఆదివారం సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సింలు మాట్లాడుతూ.. 25 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. ప్రతి రోజుల పదు సంఖ్యలో వాహనాలు, స్కూల్ బస్సులు, ఆటోలు తిరుగుతున్నందున ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికారులు తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టడం లేదని ఆరోపించారు. రోడ్డుపై పడ్డ గుంతలను కూడా పూడ్చడం లేదన్నారు. సైడ్ గ్రిల్స్ ఊడికింద పడుతున్నాయని, స్ట్రీట్ లైట్లు కూడా సరిగ్గా వెలగడం లేదన్నారు. రాత్రి పూట అంధకారం నెలకొని ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. బ్రిడ్జిపై నుంచి ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

కస్తూర్బాలో స్పాట్ అడ్మిషన్లు

నర్సాపూర్ రూరల్: మండలంలోని చిప్పల్‌తుర్తి కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల స్పెషల్ అధికారి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీలో 14, ఎంపీసీలో 12 ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినులు ఈనెల 22న స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చన్నారు.

హవేళీఘణాపూర్ ఎస్‌ఐగా నరేశ్



ఎస్‌ఐ నరేశ్

హవేళీఘణాపూర్(మెదక్): హవేళీఘణాపూర్ ఎస్‌ఐగా నరేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్‌ఐగా పని చేసిన సత్యనారాయణ బదిలీపై వీఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో శిక్షణ పొంది ఎస్‌ఐగా నరేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరామ్

అల్లాదుర్గం(మెదక్): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరామ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. రైతులకు రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, భూభారతి కొత్త చట్టం ఇలా ఎన్నో హామీలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు.

కాంగ్రెస్ కొర్విపల్లి కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ

చిన్నశంకరంపేట(మెదక్): చిన్న శంకరంపేట మండలంలోని కొర్విపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం కొరిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నునావత్ నర్సింహులు, ఉపాధ్యక్షులుగా మాధ యాదగిరి, ముత్తిగల్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా మూతిగల్ల రామచంద్రం, ఎస్సీ,ఎస్టీ,బీసీ, యువజన కాంగ్రెస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లుగా మూతిగల్ల సంజీవులు, కెలుత్ రాములు నాయక్, మొకిరే సత్యం, ముత్తిగల్ల స్వామి, మూతిగల్ల వేణులను ఎన్నుకున్నారు.

పేదల సొంతింటి కల సాకారం

కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని భస్వాపూర్‌లో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. మానెపల్లిలో పోచమ్మ, ఆరెగూడెంలో దుర్గమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడి అస్వస్థతకు గురైన బండపోసాన్‌పల్లి గ్రామానికి చెందిన రమేశ్‌ను పరామర్శించారు. అలాగే, పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, పోతిరెడ్డి, సుధాకర్‌గౌడ్, మల్లేశం, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశంచారి, శంకరయ్యగౌడ్, శేఖర్, దుర్గాగౌడ్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభిస్తున్న రాజిరెడ్డి

ముందుకుసాగని మోడల్ ఇళ్లు

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు



నత్తనడకన సాగుతున్న మోడల్ ఇళ్ల పనులు

హవేళీఘణాపూర్(మెదక్): ఇందిరమ్మ ఇళ్లు ఎలా ఉంటుందంటే చూపించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతీ మండల కేంద్రంలో ఓ ఇందిరమ్మ మోడల్ భవనం నిర్మించాలని ఆదేశించింది. కానీ మండల కేంద్రం హవేళీఘణాపూర్ డైట్ కళాశాల పక్కన నిర్మిస్తున్న పనులు మూడడుగులు ముందుకు ఆరగడుగులు వెనక్కు అన్న విధంగా కొనసాగుతున్నాయి. అన్ని మండల కేంద్రాల్లో ఇప్పటికే మోడల్ భవనాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంటే ఇక్కడ మాత్రం ఇంకా పునాది తీసి సిమెంటు వేసి సాలకలతో నిలబెట్టి అధికారులు చేతులు దులుపుకొన్నారు. ఒకవైపు జిల్లా అధికారులు పదే పదే పర్యవేక్షిస్తున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. మోడల్ భవన నిర్మాణంలో అధికారుల తీరు ఇలా ఉంటే.. సామాన్య ప్రజలు ఇళ్ల నిర్మాణం చేయించుకోవాలని ఎలా చెబుతారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

బోనాల పండుగలో ఘర్షణ

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతల మధ్య తోపులాట



రెండు వర్గాలను చెదరగొడుతున్న పోలీసులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాల వద్ద బీఆర్‌ఎస్ వర్గీయులు మధ్యాహ్నం బోనాలు సమర్పించి వస్తున్న క్రమంలో బోనాలు నిర్వహణ తాము చేపట్టామని కాంగ్రెస్ వర్గీయులు మైక్‌లో చెప్పడంతో గొడవ చోటుచేసుకుంది. దీంతో ఇరు పార్టీల వర్గాల మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్‌ఐ మధుకర్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని ఇరు పార్టీల వర్గీయులను చెదరగొట్టి అక్కడి నుంచి పంపించారు. సాయంత్రం కాంగ్రెస్ వర్గీయులకు సంబంధించి బోనాల ఊరేగింపు చేపట్టారు. గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Smt. Bhimidi Haritha W/o Sri Venkat Reddy R/o H.No. 6-465/9/1, Plot. no. 142, Dwarakanagar, Chinthal, Quthubullapur, Medchal Malkajigiri District has entered into an Agreement of sale dated 16-07-2025 with Sri Lawrence M. S/o Sri C.X. Mathappan, aged about 67yrs, occ-Business R/o Flat no. 23, Beema Residency, Vanitha Colony, Bapuji Nagar, Bowenpally, Secunderabad-11 to purchase plot admeasuring 1000 sq.yds or 834.4 sq.mtrs Marked as Farm site No.256 (Plot.no) in sy. no. 234 of Kucharam Village, Toopran Mandal, Medak District, Telangana for valuable sale consideration, In this regard, if anybody has any objection with regards to sale of the said property they may raise such objection with requisite documentary proof within a period of 5 (Five) days from the date of publication of this notice and in case of any such objection, they may contact the undersigned and raise their objections if any. If no objection is received within the stipulated period, my client is intend to finalize the sale and any objections thereafter, Shall not be Considered and such objections shall not bind on my client.

Sd/- P. Venugopal Reddy, Advocate
Contact Mobile No. 9989958508

పుష్పాంబరీదేవిగా తునికి నల్లపోచమ్మదేవి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవి పుష్పాంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆషాఢమాసం ఆదివారం దేవాదాయశాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేష్, విఘ్నేష్ శ్రీనల్లపోచమ్మదేవికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని పుష్పాంబరీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు తీశారు. ఒడిబియ్యంపోసి కుంకుమార్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి వాహనాలకు పూజలు చేయించారు.



నల్లపోచమ్మదేవిని దర్శించుకుంటున్న భక్తులు

ప్రధాని, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం



ప్రధాని, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నర్సాపూర్: జాతీయ రహదారి 765–డి రోడ్డును ఓఆర్‌ఆర్ నుంచి మెదక్ వరకు నాలుగు లైన్ల రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మెదక్ ఎంపీ రఘునందన్‌రావుల చిత్రపటానికి ఆదివారం బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రఘునందన్‌రావు ఎంపీగా గెలిచిన ఏడాదికాలంలోనే రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయించడం హర్షనీయమని చెప్పారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్‌తో పాటు పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్‌గౌడ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కంపుకొడుతున్న బస్టాండ్

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

సంగారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ మురికినీరు, చెత్తకుప్పలతో కంపు కొడుతోంది. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఆర్టీసీ ఆవరణలోనే ఇలా ఉంటే జిల్లాలోని మిగతా బస్టాండ్లలో ఎలా ఉంటాయోనని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. ప్రతిరోజు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని, బస్టాప్‌లో ఏర్పాటు చేసిన పార్క్‌లో చెత్తతో నిండి ఉంటుందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ సిబ్బంది, జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, బస్టాండ్‌లో దుర్వాసన రావడంతో ఎక్కువసేపు నిలబడలేక పోతున్నామని ప్రయాణికులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేయాలని కోరుతున్నారు.



చెత్తకుప్పలతో నిండిన సంగారెడ్డి బస్టాండ్



నీరు నిల్వడంతో కంపుకొడుతున్న బస్టాండ్